


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
ఆదివారం | 29 జూన్ 2025
పేజీలు 8

## రైతులకు డ్రోన్ టెక్నాలజీ పై
# అవగాహన కల్పించాలి

- ఎన్‌టిఆర్ వైద్య సేవలపై విజిలెన్స్ కమిటీ వేసి పర్యవేక్షించాలి
- 20 ఏళ్లు దాటిన పాఠశాల భవనాలను తనిఖీ చేయాలి
- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్
- కెసి కెనాల్‌ను ఆక్రమించిన శిల్పా వెంచర్ యజమానులపై
- చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

  వైద్యం కోసం వస్తే ఆస్తులు అమ్ముకోవాలా : ఎమ్మెల్యే పార్థసారథి
- రసాభసాగా జడ్‌పి సర్వసభ్య సమావేశం









మాట్లాడుతున్న కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు   మాట్లాడుతున్న పార్థసారథి  ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ,   హాజరైన సభ్యులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని రైతులు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాక మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్‌పి సమావేశ భవనం నందు జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయం, వైద్య–ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం, విద్య అనే నాలుగు ప్రధాన అజెండా అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రి టీజీ భరత్, ఆళ్లగడ్డ, ఆదోని ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, డాక్టర్ పార్థసారథి, ఎమ్మెల్సీ మధుసుదన్, రాష్ట్ర వాల్మీకి బోయ ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు పి రంజిత్ బాషా, రాజకుమారి గరియా, కర్నూలు జెసి నవ్య, జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డిలు హాజరయ్యారు. జడ్‌పి చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు తమ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జిల్లాలో 25ఏళ్లు దాటిన ప్రభుత్వ పాఠశాలల  భవనాలను అధికారులు పరిశీలించాలని, భవనాల్లో ఎలాంటి

### పారదర్శకంగా మహిళా పోలీసుల
# బదిలీల ప్రక్రియ

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన ఉమ్మడి కర్నూలు, నంద్యా ల జిల్లాల  వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు బదిలీల ప్రక్రియను పాదర్శకంగా చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు మొత్తం 839 మంది మహిళా పోలీసులు బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజంయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మహిళా పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ర్యాంకింగ్ ప్రకారం పిలిచి పార దర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు చేపట్టామన్నా రు. బదిలీలు కోరుకునే ఉద్యోగిని తన స్వగ్రామం/ వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని, ఖాళీల వారిగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్ డిస్ప్లే తెరపై ఉంచామని అందులో వారికి నచ్చిన సచివాలయాన్ని ఎంపిక చేసుకొ నే అవకాశం కల్పించామన్నారు. విజువల్ ఛాలెంజ్(దృష్టి లోపం, అం ధత్వం), మెంటల్లీ డిసెబుల్డ్ (మేధో వైకల్యం), ట్రైబ్స్, దివ్యాంగులు, మెడికల్, స్పౌష్, జనరల్ తదితరులను వారి సమస్యల ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకొని ధృవీకరణ పత్రాలను వైద్యుల పర్యవేక్షణలో

# మొక్కజొన్న పంట దున్నివేత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వరుణదేవుడు ముఖం చాటేయడంతో రవి శంకర్ రెడ్డి అనే రైతు 11ఎకరాల్లో వేసిన మొక్కజొన్న పంటను రైతు ట్రాక్టర్‌తో దున్నేశాడు. మండల పరిధిలోని పాలకొల్లు గ్రామానికి చెందిన రవిశంకర్‌రెడ్డి తనకున్న 12ఎకరాల పొలంతో పాటు దాదాపు 30ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈ ఏడాది ముందుగానే ఊరించిన వర్షాలను చూసి తన పొలంతో పాటు కౌలు పొలంలో 11ఎకరాల్లో మొక్కజొన్న, 14ఎకరాల్లో పత్తి పంటలను సాగు చేశానని ఎకరాకు రూ.17వేలు చొప్పున కౌలుకు తీసుకున్నానని బాధితుడు తెలిపాడు. వరుణదేవుడు ఈ విధంగా ముఖం చాటేయడంతో ఏంచేయాలో అర్థం కాక వేసుకున్న పంట వాడిపోవడంతో మొక్కజొన్నను దున్నివేసే పరిస్థితి వచ్చిందని ఇదేవిధంగా వర్షాలు పడకపోతే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.



### ఏసీబీ డీఎస్పీ అంటూ అధికారులకు
# ఫేక్ బెదిరింపు కాల్స్

- ఉలిక్కిపడ్డ రెండు ప్రధాన కార్యాలయాల అధికారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచన



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** “హాలో నేను ఏసీబీ డిఎస్పి ని మాట్లాడుతున్నాను, నువ్వు ప్రజల నుండి డబ్బులు తీసుకున్నట్లు నా దగ్గర ఫోన్ పే స్క్రీన్ షాట్ ఉన్నాయి. మర్యాదగా నేను చెప్పింది వినాలి,లేకుంటే నీ సంగతి చూస్తా” అంటూ ఒక అపరిచిత వ్యక్తి మండలంలో ఉన్న రెండు ప్రధాన కార్యాలయాల అధికారులకు ఫోన్ చేసి బెదిరించిన సంఘటన బండిఆత్మకురు మండలంలో చోటుచేసుకుంది. బండి ఆత్మకూరు తహసిల్దారు పద్మావతి తో పాటు ఎంపీడీవో దస్తగిరి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు,ఇద్దరు వీఆర్వోలకు ఎసిబి డిఎస్పి అంటూ అపరిచిత వ్యక్తి నుండి ఫేక్ బెదిరింపు కాల్స్ వచ్చాయి. మొదట తహసిల్దార్ కి ఫోన్ చేసి నేను ఏసీబీ డిఎస్పి మాట్లాడుతున్నాను అని పదే పదే కాల్స్ చేయగ నేను మీటింగ్ లో ఉన్నామని మళ్ళీ కాల్ చేస్తాను అని తహసీల్దారు బదులివ్వగా ,మీ సీనియర్ అసిస్టెంట్ తో కాల్ చేయని చెప్పాడని, సీనియర్ అసిస్టెంట్ ద్వారా బండి ఆత్మకూరు ఎంపిడిఓ ఫోన్ నెంబర్ తెలుసుకొని తర్వాత ఎంపీడీవోకి కాల్ చేసి

## హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఉన్న హైకోర్టు జడ్జి, కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ బిఎస్ భానుమతిని శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. జిల్లా ఎస్పీ ఇక్కడి కేసుల విషయాలను జడ్జికి వివరించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ బిఎస్ భానుమతిని మర్యాదపూర్వకంగా కలిశారు.

సూర్య
www.suryaa.com



# రైతులకు డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలి

(మొదటిపేజి తరువాయి..)

మరమత్తులు అవసరమైనా వెంటనే చేయించాలని, భవనాల పై పెచ్చులూడకముందే ప్రమాదాలు జరుగకుండ చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలకు వాడే బ్లీచింగ్ పౌడర్ నాణ్యమైనది వాడుతున్నారా, ఎక్కడ నుంచి తెస్తున్నారు..నాణ్యతను పరిశీలిస్తున్నారా..అని సంబంధిత అధికారులను ఆరాతీశారు. ఆసుపత్రుల్లో ముఖ్యమైన పరికరాలను సిఎంసిలో తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్యంపై నిఘా ఉంచి మోసాలను అరికట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటిశుద్ధికి ఉపయోగించే బ్లీచింగ్ పౌడర్ ఎక్కడ తెస్తున్నారని ఎలా వాడుతున్నారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద కొనుగోలు చేసినపుడు క్వాలిటీని పరీక్షించి కొనుగోలు చేయాలన్నారు. ఇకనుండైనా ఆ విధంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్‌కు లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని అంత ధర ఉందా అని దృష్టి పెట్టి వెరిఫై చేయాలని మంత్రి డిఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లికి వందనంలో టెక్నికల్ సమస్యను వీలైనంతగా త్వరగా పరిష్కరించి అర్హులందరు లబ్దిపొందేలా చేయాలని తెలిపారు. హంద్రీలో సిల్టు పేరుకుపోయిందని ఇరువైపులా కంపచెట్లు పెరిగిపోవడంతో నది కుచించుకుపోతుందని వాటిని తొలగించి కాపాడాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులపై ఉందన్నారు.

**కెసి కెనాల్‌ను ఆక్రమించిన శిల్పా వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కెసి కెనాల్‌ను పూడ్చి శిల్పా వెంచర్ వేశారని దీంతో దాదాపు 7వేల ఎకరాల ఆయకట్టుకు నీరందక రైతులు నష్టపోతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. శిల్పా వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోకపోతే రైతులను అందులో ప్లాట్లు కొన్న బాధితులతో కేసులు వేస్తామని హెచ్చరించారు. కెసి కెనాల్ అధికారులు ఫీల్డ్‌లో ఉండి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఇరిగేషన్, అగ్రికల్చర్, రైతుల మధ్య సమన్వయ లోపం ఉందన్నారు. ఆళ్లగడ్డలో ఉన్న 50పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. ఆసుపత్రిలో అధికారులు ఉంటే పరికరాలు ఉండవని పరికరాలు ఉంటే అధికారులు ఉండరని దీనిని భర్తీ చేయాలని కలెక్టర్‌ను విన్నవించారు. అంతేకాక ప్రత్యేక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ధాన్యం కొన్న రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు.

**వైద్యం కోసం వస్తే ఆస్తులు అమ్ముకోవాలా : ఎమ్మెల్యే పార్థసారథి**

ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం వస్తే బాధితులు ఆస్తులు అమ్ముకునే పరిస్థితి నెలకొందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్య సేవల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని లేకపోతే ప్రభుత్వమే నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవల్లోనూ డబ్బులు ఇవ్వనిదే వైద్యం చేయడం లేదని తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందని అలాకాకపోతే కనీసం సామూహిక మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా హక్కు చట్టం ద్వారా పేదలకు 25శాతం సీట్లు కేటాయించాలని ఉన్నా ఆ దిశగా ప్రైవేటు పాఠశాలలు అమలు చేయడం లేదని తెలిపారు. విద్యా శాఖ అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని తప్పనిసరిగా ఆ చట్టం అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మిర్చి రైతులు వైరస్ కారణంగా గత ఏడాది నష్టపోయారని ఈ ఏడాది అయినా రైతులకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. మిర్చి పంట వేసుకోవాలా వద్ద అని ప్రశ్నించారు. ఆర్గానిక్ పంటలపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని సూచించారు.

**ఎమ్మెల్యే వర్సెస్ జడ్‌పిటిసిలు :** ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని జడ్‌పిటిసిలు, ఎంపిపిలు సభ దృష్టికి తెచ్చారు. ప్రజా ప్రతినిధులు పిలవకపోయినా కార్యక్రమాలకు హాజరు కావచ్చని ఎవ్వరు వద్దనరన్నారు. దీనిపై స్పందించిన జడ్‌పిటిసిలు పిలవని పేరంటానికి ఎలా వస్తారని ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను ఎందుకు పిలవరని ఆదోని ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇరువురి మధ్య వాదోపవాదాలు జరగడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొని రసాభసాగా సాగింది. జడ్‌పి చైర్మన్ కలగచేసుకుని ఇరువురిని శాంతిపచేశారు.

ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ కౌతాళం మండలంలో 300ఎకరాల్లో పండ్లతోటలు వేశారని రైతులకు సలహాలు, సూచనలు అందించడం లేదని తెలిపారు. అనంతరం కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ సి బెళగల్ మండలంలో సీడ్ పత్తి సాగు అంశంపై విచారణ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మిర్చి ఇతర పంటలకు సోకే తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించాలని, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లులో గ్రామాల్లో మరుగుదొడ్లు ఎక్కడ అవసరమో పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. జూలై నెలలో డిఎస్‌సి ఫలితాలు వస్తాయని అనంతరం టీచర్ పోస్టులు భర్తీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నంద్యాల కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు పొగాకు కంపెనీలతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేశామన్నారు. రైతులు కచ్చితంగా పొగాకు కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకుని పొగాకు పంటను పండించాలని సూచించారు. జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన పదవ తరగతి మూల్యాంకనలో చాలా పొరపాట్లు జరగడం వల్ల విద్యార్థులు మానసిక క్షోభకు గురయ్యారని తెలిపారు. గూడూరు జడ్‌పిటిసి సభ్యుడి కుమార్తెకు హిందీలో 58మార్కులు సాధించగా వాటిని తక్కువగా వచ్చాయని రీవ్యాల్యువేషన్ పెట్టుకోగా అందులో 98మార్కులు రావడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇలా జరగడం అధికారుల తప్పిదం కాదా అని ప్రశ్నించారు. దీనిని సరి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలు సందీప్ కుమార్, భరత్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు జనసేన ఇంచార్జీకు పరామర్శ, ఆర్థిక సహాయం

– మంత్రాలయం జనసేన ఇంచార్జీ



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కోడుమూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ రాంబాబు కర్నూలు హాస్పిటల్‌లో లివర్ దెబ్బతిన్న కారణంగా శాస్త్ర చికిత్స చేసుకున్నారు. శనివారం మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జీ లక్ష్మన్న కర్నూలుకు వెళ్ళి కోడుమూరు ఇంచార్జీని పరామర్శించి పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రాంబాబు కుటుంబ సభ్యులను, భార్యను కలిసి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. ఆయనతోపాటు బిజెపి రాష్ట్ర నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బిజెపి అసెంబ్లీ కో–కన్వీనర్ గోవర్ధన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం పత్తికొండలోని జెడ్పి బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, విద్యార్థినులతో మాట్లాడి మెనూ ప్రకారంగా భోజనం అందుతుందా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి పార్టీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో అంగన్వాడి కేంద్రాల్లో నిర్దేశించిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో మంచిగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండి మల్లికార్జున, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ మండలాధ్యక్షుడు శంకరయ్యచారి, లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది భాస్కర్, నాయకులు నరసింహుడు, పాల్గొన్నారు.

# పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీల ప్రక్రియ

(మొదటిపేజి తరువాయి..)



హాజరైన మహిళా పోలీసులు

నిజ,నిర్ధారణ చేసుకుని పారదర్శకంగా బదిలీలు చేపట్టామన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ట్రాన్స్‌ఫర్ ప్రొసీడింగ్స్ విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మహిళ పిఎస్ డిఎస్పీ శ్రీనివాసాచారి, పోలీసు వెల్ఫేర్ డాక్టర్ స్రవంతి, సిఐలు తేజమూర్తి, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# ఏసీబీ డిఎస్పి అంటూ అధికారులకు ఫేక్ బెదిరింపు కాల్స్

(మొదటిపేజి తరువాయి..)

మీరు త్వరలోనే రిటైర్మెంట్ అవుతున్నారు కదా నా గురించి మీకు తెలియదా నేను ఏసీబీ డిఎస్పి అంటూ సంభాషణలో జరిపాడు. ఎంపీడీవో గట్టిగా మాట్లాడేసరికి ఫోను కట్ చేశాడు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కు మళ్ళీ కాల్ చేసి మీరు డబ్బులు తీసుకున్నట్టు నా దగ్గర ఫోన్ పే స్క్రీన్ షాట్ ఉందని నేను చెప్పింది వినాలని అంటుండగా సీనియర్ అసిస్టెంట్ స్క్రీన్ షాట్ ను నాకు పంపించండి అను సమాధానం ఇచ్చే లోపే అగంతకుడు ఫోన్ కట్ చేశాడు. అనంతరం మరో ఇద్దరు వీఆర్వోలకు కాల్ చేశాడని ఉద్యోగులు తెలిపారు. ఏసీబీ డిఎస్పి ఫేక్ కాల్స్ తో రెండు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది షాక్ కు గురయ్యారు. వెంటనే బండిఆత్మకూరు తహసిల్దారు 9845745866 అనే ఫోన్ నెంబర్ నుండి కాల్స్ వచ్చాయని సమాచారాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫేక్ కాల్స్ అధికమయ్యాయని ఒకటికి రెండుసార్లు ఆలోచించి స్పందించాలని సూచించారు. ఫేక్ బెదిరింపు కాల్స్ వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

**రూరల్ విద్యుత్ ఏఈ నాగేశ్వరరెడ్డి**



మాట్లాడుతున్న రూరల్ విద్యుత్ ఏఈ నాగేశ్వర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కారణంగా విద్యుత్ సరఫరాలోఏర్పడే అంతరాయానికి ప్రజలు సహకరించాలని రూరల్ విద్యుత్ ఏఈ నాగేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పేరంటాలమ్మగుడి సబ్‌స్టేషన్ పరిధిలోని మల్లెంపల్లె ఫీడర్ మరియు హైవే ఫీడర్ కింద లైన్ షిఫ్టింగ్ కారణంగా పట్టణంలోని శ్రీరామనగర్, టీచర్స్‌కాలనీ, వైయస్ఆర్‌నగర్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డినగర్, నల్లగుట్ట, పాతగీతఐస్ ఫ్యాక్టరీ, ఎక్సైజ్ కార్యాలయం మరియు లచ్చుంపల్లె, మల్లెంపల్లె గ్రామాలకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే రైతులకు సరఫరా చేసే త్రీఫేస్ విద్యుత్‌ను తెల్లవారుజామున 5:00 గంటల నుండి 10:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాలను టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, హుస్సేనాపురం గ్రామ సర్పంచ్ మల్లెల జ్యోతిలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడవడానికి ఇబ్బంది పడుతున్న దివ్యాంగుల అవసరాన్ని గుర్తించి బ్యాటరీ సైకిళ్లను వికలాంగులైన వృద్దులకు అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సైకిళ్లను పంపిణీ చేస్తున్న టిటిడి బోర్డు మెంబర్

# నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో పివి జయంతి వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** భారత రాజకీయాల్లో అపర చాణిక్యుడుగా కీర్తినార్జించిన మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావు 104 వ జయంతి వేడుకలు శనివారం నంద్యాలలో ఘనంగా నిర్వహించారు.... నంది రైతు సమాఖ్య గౌరవ సలహాదారులు విశ్రాంత శాస్త్రవేత్త డా. రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాస రెడ్డి కుందూ సాహితి సమితి నిర్వాహకులు డాక్టర్ కిషోర్ కుమార్ తదితరులు హాజరై పి.వి నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ నంద్యాలలో వ్యవసాయ కళాశాల , బ్రాడ్ గేజ్ రైల్వే, ఉపరితల వంతెన ఏర్పాటు పి.వి హయాంలో జరగడం నంద్యాల ప్రజల అదృష్టమన్నారు.. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రగతి బాటన నడిపించిన రాజనీతిజ్ఞుడుగా పి.వి చరిత్రలో నిలిచారని కొనియాడారు. సమాఖ్య కోఆర్డినేటర్ ఓబుళపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత దేశ ప్రధానిగా కొనసాగిన పీవీ నరసింహారావు రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారన్నారు. తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బహుభాషా కోవిదుడుగా రచయితగా భారతీయ భాషల సాహిత్యాభివృద్ధికి పీ.వీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ సృష్టించిన “నరసింహ” అనే ప్రత్తి వంగడాన్ని పివి చేతుల మీదుగా ఆవిష్కరించబడటం నంద్యాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అధ్యాపకులు రఫీ నరసింహారావు జీవిత విశేషాలపై కవితలు వినిపించారు. రోటరీ విద్యాసంస్థల అధినేత డివి సుబ్బయ్య, విశ్రాంత ప్రొఫెసర్ కైలాసనాథరెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు బాలచంద్రుడు,శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన కొరకు కృషి చేయాలి

## – మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని దాని సాధనకై కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ సూచించారు. నగరంలోని దామోదర సంజీవయ్య స్మారక మున్సిపల్ మెయిన్ పాఠశాల విద్యార్థులకు శనివారం ఆయన క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మంచి ఆహారపు అలవాట్లతో పాటు శారీరక దారుఢ్యం కలిగిన క్రీడలను ఎంచుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఎదగాలని తెలిపారు. విద్యార్థినీలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెల్‌ఫోన్లను వినియోగించకుండ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. నేటి నేరపూరిత సమాజంలో ఆకతాయిల బెడద ఎక్కువైందని విద్యార్థినీలు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని,



క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అవసరమయ్యే వస్తువులను చెప్పాలని కోరారు. వారు అడిగిన ప్రతి క్రీడా పరికరాన్ని ఆయన ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురేంద్రతో ఇప్పియనున్నట్లు తెలిపారు. కార్యక్రమలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జోసెఫ్ లక్ష్మయ్య, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి సుధీర్, పిఈటి బాష, హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, హిందీ ఉపాధ్యాయుడు రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి సహకారంతో.. ఎంపిపి నిధులతో స్మశాన గ్రావెల్ రోడ్డు



**పాములపాడు మేజర్ న్యూస్** పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో గ్రామంలోని ఎస్సి స్మశాన వాటికకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సమస్యను జడ్పిటిసి దంపతులు జ్యోతి రామలింగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎంపీపీ నిధుల ద్వారా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ వరప్రసాద్ తెలిపారు స్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటు చేయడంపై గ్రామం లోని ఎస్సీ కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి.

# దివ్యాంగులకు ఇంటిస్థలము , పక్కా ఇల్లు మంజూరుకై కృషి చేస్తా.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** దివ్యాంగుల విన్నపం మేరకు వారికీ ఇంటి స్థలంతో పాటు పక్కాగృహాలు మంజూరుకు కృషి చేస్తానని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.శనివారం నందికొట్కూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అసెస్మెంట్ ఏ డి ఐ పి పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులకు ఉచిత పరికరాలు అందజేసేందుకు అర్హత గల వారు తమ పేరు నమోదు చేసుకునేందుకే ఈకార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి హాజరయ్యారు.ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మనందరి టీడీపీ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఏడాది పాలనలోనే ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోవిభిన్న ప్రతిభావంతుల సమస్యలు తొలగించడం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో దివ్యాంగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు .మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ 6000 లకుపెంచి ఆదుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లె రఘురామిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్నవెంకటస్వామి, నందికొట్కూరు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# గ్రామ అభ్యుదయమే దేశాభివృద్ధికి మూలం

## –ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** గ్రామ అభ్యుదయమే దేశాభివృద్ధికి మూలమని మహాత్మాగాంధీ కళలు గన్నారని, అది సాధించాలంటే గ్రామ సభలు సక్రమంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నకుమారి అన్నారు. శనివారం గ్రామ సభలు, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తిస్థాయిలో పంచాయతీ రాజ్ చట్టంలో తెలిపిన విధంగా వారం రోజులపాటు గ్రామ సభలు నిర్వహించేలా షెడ్యూల్ తయారు చేయాలని కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 74వ రాజ్యాంగం సవరణల ద్వారా స్థానిక ప్రభుత్వాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధలు డైరెక్ట్‌గా గ్రామ పంచాయతీలకు కేటాయించి ఆ నిదులను సక్రమంగా అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు గ్రామ సభలో పాల్గొని సమైక్యంగా చర్చించి నిధులు సక్రమంగా వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుల్లా, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివశంకర్, మహిళా విభాగపు కోశాధికారి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి ప్రాణదాతలు అవ్వండి



**హొళగుంద, మేజర్ న్యూస్:** రక్తదానం చేయండి ప్రాణదాతుల కావాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు మల్లికార్జున అన్నారు.ఆదోని పట్టణంలో పెద్ద హొతురు కు చెందిన వ్యక్తి అనారోగ్యం కారణంగా బాధపడుతుండగా అత్యవసరంగా రక్తం కావాలి అంటే ఆదోని బ్లడ్ బ్యాంక్ నందు 9వ సారి రక్త దానం చేయడం జరిగిందన్నారు.యువకులు రక్త దానం చేయడానికి ముందుకు రావాలని రక్త దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.వ్యక్తికి రక్తదానం చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా అభినందించారు.

# పల్లకీ పై ఊరేగిన కోన వెంకటేశ్వరుడు.!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం క్రిష్ణదొడ్డి గ్రామకొండాపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వరుడునీ శనివారం గ్రామంలో పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తుల నుండి విశేషా పూజలందుకుంటున్న శ్రీ కోన వెంకటేశ్వరుడి కి ఇక్కడ ప్రజలు ఏప్రిల్ మాసంలో పెద్ద ఎత్తున స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం నిర్వహించి మూడు నెలలు గడచిన సందర్భంలో గ్రామ ప్రజలు స్వామివారిని పల్లకి పై కొండపై నుండి గ్రామ పురావిధులగుండా ఊరేగించి భక్తులకు దర్శనమిస్తాడని గ్రామ ప్రజలు తెలిపారు.స్వామి వారి పల్లకి ఊరేగింపు సమయంలో గ్రామస్థులే కాకుండా పక్క గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారికి మొక్కులు చెలించి సంబరంగా స్వామివారి పల్లకి ఊరేగింపు విజయవంతం చేశారు.



# నరేంద్ర మోదీ సుపరిపాలనలో దేశం సుభిక్షం

## బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి



గ్రామాల పర్యటనలో భాగంగా ప్రజలతో బీజేపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** నేడు మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుపరిపాలనలో దేశం సుభిక్షంగా, ప్రజలు సుఖసం తోషాలతో జీవిస్తున్నారని, పాకిస్థాన్‌తో యుద్దాన్ని 25 నిమిషాల్లో పూర్తి చేసి పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీద కూర్చోబెట్టిన మహోన్నతి వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సేవ, సుపరిపాలనకు 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీజేపి పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలన కార్యక్రమాలలో భాగంగా శనివారం మండల పరిధిలోని కొత్తపల్లె, సీసంగుంతల, మల్యాల, బి.రామదుర్గం, యాపదిన్నె, ఓబుళాపురం, రేకులకుంట, ఉంగరానిగుండ్ల మొత్తం 8 గ్రామాల్లో పర్యటించి ప్రజలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించినట్లు బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, బీజేపి నాయకులు ఆర్మీ రామయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి నాయకులు హెచ్‌కె.హరినాయుడు, ముదిరాజ్ లక్ష్మినారాయణ, షేక్షావలి, బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరవేగంగా రోడ్డు పనులు పూర్తి

## –నశ్యం కుటుంబంతోనే నంద్యాల అభివృద్ధి

## – 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 38వ వార్డు వైఎస్‌ఆర్ నగర్‌లో ఇటీవల రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌చే రూ.10 లక్షల వ్యయంతో రెండు జీఎస్‌పీ రోడ్లకు భూమి పూజ చేయడం జరిగింది. అనతికాలంలోనే రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు తెలిపారు. అలాగే వార్డులో కాల్వలు, రోడ్లు, తదితర వాటిని మొదటి ఏడాదిలోపే రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కుమారులు ఎన్‌ఎండీ ఫిరోజ్, ఎన్‌ఎండీ ఫయాజ్‌లకు వార్డు తరుపున, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన అన్నారు.

# జీవో నెంబర్ 4 దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం : మంత్రి ఫరూక్

### నంద్యాలకు చేరుకున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర రథం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారుల కోసం నిర్దేశించిన మూడు శాతం కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 4 జారీ చేశారు. ఈ జీవో ద్వారా దివ్యాంగ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఈ సందర్భంగా జీవో జారీ చేసిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలపడం కోసం, జీవోపై దివ్యాంగ క్రీడాకారులలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి నిర్వహణలో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి మొదలుపెట్టిన రాష్ట్ర వ్యాప్త పారాస్పోర్ట్స్ చైతన్య రథయాత్ర శనివారం నంద్యాలకు చేరుకున్న సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఫరూక్ క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏ.వి.ఆర్.ప్రసాద్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, యాత్ర నిర్వాహకులు, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి,జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎం.పి.వి రమణయ్య లతో కలిసి పారాస్పోర్ట్స్ చైతన్య యాత్ర గోడ పత్రికలను(పోస్టర్స్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నంద్యాలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు మూడు వేల నుండి పెన్షన్ ఆరు వేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిందని, అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు జీవో నెంబర్ నాలుగు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం లాంటిదన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రామస్వామి, ఎంపీ వి రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పెన్షన్ రెట్టింపు చేయడమే కాకుండా క్రీడా పాలసీలో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుస్తూ, విశాఖపట్నంలో 22 ఎకరాలలో ప్రత్యేక దివ్యాంగ క్రీడాకారుల స్టేడియం నిర్మాణానికి పూనుకుని, దివ్యాంగ క్రీడాకారులు ఒలింపిక్స్ లో, అంతర్జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి ఏడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి ఐదు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి మూడు కోట్లు,ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి మూడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి రెండు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి కోటి రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారాస్పోర్ట్స్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏ వి ఆర్ ప్రసాద్, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పి.వి. రమణయ్య, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, చలం బాబు,పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రలో పాల్గొంటున్న గుంటూరు పారాస్పోర్ట్స్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు జిల్లా పారాస్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, జాతీయ స్థాయి పతకం సాధించిన దివ్యాంగ క్రీడాకారుడు వెంకట్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామలింగం,దివ్యాంగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్ కిషోర్, జిల్లా పారాస్పోర్ట్స్ సమన్వయకర్త హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్,కార్యదర్శి ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, దుర్గారావు, కోశాధికారి ఆలా మధు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా వెంచర్లో అక్రమాల పై ఎమ్మెల్యే అఖిలప్రియ ఆగ్రహం



జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ లోని శిల్పా వెంచర్ నిర్వాహకులు కేసీ కెనాల్ కాలువ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ వెంచర్లు, భవన నిర్మాణాలను చేపట్టడం పట్ల ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూల్ జడ్పీ మీటింగ్ హాల్లో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అఖిలప్రియ పాల్గొని ఆళ్లగడ్డ సమస్యలపై సమీక్షించారు. ఈ అక్రమ వెంచర్ నిర్మాణం చేపట్టి 7 ఎకరాల రైతులకు నీళ్లు వెళ్లకుండా చేసిన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంచర్ విషయమై అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, హైకోర్టు నుండి ఆర్డర్స్ తీసుకొని రావడం జరిగిందని ఎమ్మెల్యే అఖిలప్రియ వివరించారు.

## ఉప కరణాల పంపిణీ



**హొళగుంద, మేజర్ న్యూస్ :** హొళగుంద మండలం హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సిడబ్ల్యూసి ఎస్ చదువుకున్న పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉపకరణాలను పంపిణీ శని వారం చేశారు.అందులో ట్రై సైకిల్ 2,వీల్ చైర్ 1,సిపి చైర్ 1, ఎల్బో క్రచ్చర్స్1, రోలర్1 చొప్పున ఉప కారణాలను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమం లో స్కూల్ ఇంచార్జ్ భీమేష్ రెడ్డి,ఐఈడిఎస్ఎస్ టీచర్ ఎం. రామ లక్ష్మమ్మ,గ్రామ నాయకులు,బి. నరసప్ప,ఉప సర్పంచ్,బి.సవారప్ప, పూ జారి పాటయ్య, బి.కాళప్ప, సూగురునాగయ్య,ఖాత్ ఇంచార్జ్ లు బి.మల్లికార్జున, పికే. గోపాల్,పి.శేక్షవలి,ఎ.మాణిక్య, ఉపాధ్యాయులు రంగస్వామి, శేషన్న,సావిత్రి, రంగమ్మ, అక్తరున్నిస్సా,అయేషా,లక్ష్మి, పాల్గొన్నారు.

### అహోబిలంలో భారీ బందోబస్తు నడుమ

## గెట్ సవాళ్లు..



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శనివారం వేలం పాటల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం టోల్గేట్ వేలం పాటల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో వేలం పాటల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డి.ఎస్పీ ప్రమోద్ తెలిపారు.గేటు సవాళ్లను దక్కించుకునేందుకు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. కాగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 శాతం లాభం అధికంగా పంచాయతీకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను సానే వంశీ అనే వ్యక్తికి గేటు పాట దక్కినట్లు తెలుస్తున్నది. సానే వంశీ రూ .21 లక్షలకు గేటు సవాలును పాడి దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.



పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

### కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు

## రైతు సంక్షేమమే కోరుకుంటుంది

- మొట్టమొదటి సారి జూన్ నెలలోనే ఎత్తిపోతల ద్వారా రైతులకు సాగునీరు
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎప్పుడు రైతుల సంక్షేమమే కోరుకుంటుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల పరిధిలోని తాటిపాడు గ్రామ సమీపంలో ఉన్న జూపాడు బంగ్లా ఎత్తిపోతల పథకం పేజ్-1, పేజ్ -2 ద్వారా రైతులకు ఎత్తిపోతల ద్వారా నీటి విడుదల చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి కృష్ణమ్మకు చీర, సారె, పసుపు, కుంకుమ సమర్పించారు. అనంతరం జూపాడుబంగ్లా పేజ్ -1, పేజ్ -2 మోటార్ల స్విచ్ ఆన్ చేసి నీటి విడుదల చేశారు. అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక పైరులు వాడిపోతున్న సమయంలో రైతన్నలు కలత చెంది నిరాశపడకూడదని రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం కోరుకుంటుంది కాబట్టి రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే మంచి ఉద్దేశ్యంతో శనివారం జూపాడుబంగ్లా పేజ్ -1, పేజ్-2 ద్వారా 45 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రైతు పక్షపాతి అనిపించుకున్నారు. ఎత్తిపోతల ద్వారా మండలంలోని పారుమంచాల, తంగడంచె, లింగాపురం, 80-బన్నూరు, తరిగోపుల గ్రామాలలోని రైతులకు ఈ పథకం ద్వారా సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడటం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని, ఎక్కడ నీరు ఉంటాయో అక్కడి నుంచి రైతులకు ఉపయోగకరంగా నీటిని విడుదల చేసి అందించాలని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారి రైతులు, రైతు సోదరులు బాగుండాలని ముఖ్య ఉద్దేశ్యంతో జూన్ నెలలోనే సాగునీరు అందిస్తున్న ఘనత మన కూటమి ప్రభుత్వానిదని, ఇది ఒక్క గొప్ప మంచి కార్యమని అన్నారు. ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారా మొత్తం 116 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉందని, త్వరలోనే మోటార్లు మరమ్మత్తులు చేయించి రైతులకు పూర్తిగా సాగునీరు అందించేలా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జి గిరీశ్వర్రెడ్డి, టీడీపీ తెలుగు రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు నాయుడు, నారాయణరెడ్డి, రమణారెడ్డి, వేణుగోపాల్రెడ్డి, రాముడు, నాగిరెడ్డి, సర్పంచ్ బాల మద్దిలేటి, జంగాల పెద్దన్న, సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు గౌడ్, లక్ష్మన్న గౌడ్, శ్రీరాములు, శ్రీకాంత్, సుబ్బన్న, రవికుమార్ యాదవ్, దాసు, ఎత్తిపోతల అధికారి సాంబశివుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అపర చాణక్యుడు పివి నరసింహారావు

**- మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**



పివి నరసింహారావుకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహరావు అజాత శత్రువు, అపర చాణక్యుడని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పివి నరసింహారావు 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన ఎందరో మహానుభావుల్లో మన పివి నరసింహారావుకు ఎనలేని కీర్తి దక్కిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం గా పనిచేసిన హయాంలో భూ సంస్కరణల చట్టం తీసుకొచ్చి వందలాది ఎకరాలు కలిగి ఉన్న భూస్వాముల నుంచి భూములను ఒకే చట్టం ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేట్టు చేశారన్నారు. తన 1200ఎకరాల భూమిని కూడా భూమి లేని పేదలకు అందచేసిన మహానుభావుడు పివి అన్నారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన తర్వాత దేశమంతా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా మన రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీని రెపరెపలాడించాడని నాడు రాష్ట్రంలో 42 పార్లమెంట్ స్థానాలు ఉంటే 41స్థానాలు కాంగ్రెస్కు రావడం వెనుక పివి పాత్ర కీలకమన్నారు. పెత్తందార్లు అడవుల్లో వన్యమృగాలను చంపడంతో చలించిన పివి వాటి సంరక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, రాష్ట్ర ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అమానుల్లా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బజారన్న, బతుకన్న, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సహాయానికి.. సహకార పట్టం

- నందవరం సహకారసంఘం అధ్యక్షులుగా దర్మపురం
- నమ్మకానికి వమ్మచెయ్యం
- అధిష్టానానికి కృతజ్ఞతలు



**పిఏసిసిఎస్ అధ్యక్షులుగా దర్మాపురం గాజుల గోపాల్**

**నందవరం, మేజర్‌న్యూస్ :** తన వెనుక ఉండి నందవరం రాజకీయాల్లో సహాయం చేసిన సామన్య నాయకుడికి సహకారపట్టం అందించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి.. ప్రదాన రాదారిలో ఉన్న దర్మాపురం అనే చిన్న గ్రామానికి చెందిన గాజుల గోపాల ్కు ఈ అరుదైన అవకాశం అందిరావడంతో ఆయన సంతోషంకు అవదులు లేవు.. నందవరం మండలంలో తెదేపా పార్టీలో రెండు క్లస్టర్లు ఉన్నాయి. అందులో ఓ క్లస్టర్‌కు అధ్యక్షులుగా ఉన్న గాజుల గోపాల్ నందవరం మండలంలో 2024 ఎన్నికల్లో బివి గెలుపుకు మండలంలో తనకు అప్పగించిన భాధ్యతలను సమగ్రంగా చేపట్టి ప్రతి గ్రామంలో బివి గెలుపుకు కృషి చేశారు. ఈ నేపద్యంలో ఆయనకు నందవరం సహకార సంఘం అధ్యక్షులుగా నియమఇస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలుబడ్డాయి. ఈ నేపద్యంలో గోపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి తనకు అందించిన పదవికి తగు న్యాయం చేపడతా అన్నారు. వారి పెట్టిన నమ్మకాన్ని వమ్ముచెయ్యకుండా రైతులకు అన్నివిదాల న్యాయం చెయ్యడం జరుగుతుందన్నారు. సహకార సంఘం అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు పోతామన్నారు. ఖాతాదారులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా అని వె ల్లడించారు. తనకు పదవిని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, నారాలోకేష్‌కు, డిసిఎం పవన్‌కళ్యాణ్‌కు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక నందవరం కూటమి నాయకులకు ఆయన ఎంపికకు సహకరించిన వారందరికి దన్యవాదాలు తెలిపారు. ఆయనతో పాటు త్రిమెన్ కమిటీలో ఉపాధ్యక్షులుగా తెలుగు మహేష్, సభ్యులుగా దేవెళ్ల బీమశేఖర్‌లు నియమితులు అయ్యారు.

## మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన యాగంటి ఈ.ఒ



**మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసిన యాగంటి ఆలయ ఈ.ఒ**

**బనగానపల్లెమేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నూతన ఈ.ఒగా పాండు రంగారెడ్డి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. శనివారంనాడు బనగానపల్లె పట్టణంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉమామహేశ్వరుల ప్రతిమను రాజారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, సాధుకొట్టం రామశేఖర్, ఆర్. అమర్నాథ రెడ్డి పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు




**మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో దబ్రాల మాస్క్ దగ్గరలోని సఖి వన్ స్టాప్ సెంటర్ కేంద్రాన్ని నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆరాతీసి అక్కడి పరిస్థితులను పరిశీలించి తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ సెప్టెంబర్ 2024లో ప్రారంభించడం జరిగిందన్నారు. వన్ స్టాప్ సెంటర్‌లు హింసకు గురైన మహిళలకు అవసరమైన సేవలు అందించడం, బాధిత మహిళలకు న్యాయ సహాయం, వైద్య సహాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు కల్పించడం మరియు పోలీసు, లీగల్, మెడికల్, పునరావాసం వంటి విభాగాలతో సమన్వయం చెయ్యడం జరుగుతుందన్నారు. మహిళలకు హింస నుంచి రక్షణ, సాయంగా ఉండే కేంద్రాలుగా ఉంటూ మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకే చోట అన్ని సేవలను అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయని, ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం ఒక వన్ స్టాప్ సెంటర్ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వీటిని ఏర్పాటు చేస్తుందన్నారు. మీరు ఓఎస్‌సి గురించి తెలుసుకోవాలంటే 181 ట్రోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చెయ్యవచ్చు లేదా మీ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అన్నారు. నంద్యాల ఓఎస్‌సిలో 13 మంది సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ముగ్గురు బాధితులు ఓఎస్‌సిలో ఉన్నారు. ఓఎస్‌సిలో ఎటువంటి సమస్యలు లేవని చెప్పారని అన్నారు. ఓఎస్‌సి ద్వారా తాత్కాలిక నివాసం 5 రోజుల వరకు ఉచితంగా ఉండే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత లీగల్ సలహాలు మరియు అవసరమైతే లాయర్ సాయం అందించడం జరుగుతుందన్నారు. అవసరమైతే శిక్షణలు, జీవనోపాధి అవసరమైన పునరావాస అవకాశాలు కల్పించడం, తదితర సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జయరాములు, ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంచార చికిత్సను సద్వినియోగం చేసుకోండి



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గర్భం దాల్చిన మహిళలు సంచార చికిత్సను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కర్నూలు మండలం భూపాల్ నగరంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. గర్భిణి స్రీతలకు మాత, శిశు సంరక్షణ కార్డు, మాతా, శిశు మరణాలను పకడ్బందీగా నియంత్రించడంలో ఎంసిపి కార్డు ప్రాధాన్యత ముఖ్యంగా ఉంటుందన్నారు. మహిళలు గర్భందాల్చిన మొదటి నెల నుండి ప్రసవం అయ్యే వరకు ఆమె ఆరోగ్య స్థితిగతులను చూపిస్తుంది. అందించిన వైద్యం, అందాల్సిన వైద్యం, వ్యాధి నిరోధక టీకాల వివరాలు ప్రసవం అయ్యాక శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ కార్డులో నమోదు చేస్తారన్నారు. వైద్యులు ఈ కార్డును పరిశీలించి గర్భిణి స్త్రీకి అందించవలసిన వైద్యాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమలలో డాక్టర్ హేమలత, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నజీర్, క్షేత్రస్థాయి పర్యవేక్షకులు హనుమంతమ్మ, వేణుగోపాల్ రెడ్డి, సామాజిక ఆరోగ్య అధికారి యశోద, ఆరోగ్య కార్యకర్తలు అనిత, వెంకటేష్, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, వరాలు, ప్రాజెక్షనిస్టు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు దేవుళ్లతో సమానం...

**ఆదోని, మేజర్ న్యూస్ :** అనారోగ్యం, జబ్బు వచ్చినప్పుడు ప్రతి మనిషి దేవుళ్లకు ప్రాధేయ పడతారు నయంక కావాలని అది మానవ సమాజం. అయితే దేవుళ్ల రూపంలో డాక్టర్లు వైద్యాన్ని నయం చేస్తున్నారని చైర్పర్సన్ సిహెచ్ లోకేశ్వరి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రముఖ ఆర్థో డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రఘు ఆర్థో స్పైన్ సెంటర్‌ను చైర్‌పర్సన్ సిహెచ్ లోకేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, గత పది సంవత్సరాలుగా ఎమ్మిగనూరులో డాక్టర్ రఘు ఎముకలకు సంబంధించిన వైద్య సేవలు అందించడం జరిగిందని, అయితే ఆదోనిలో కూడ మెరుగైన వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. అనంతరం వైసీపీ జిల్లా ఉపా ధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం డాక్టర్ రఘు మా ట్లాడుతూ, ఆదోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సం కల్పంతో ఈ సెంటర్ ప్రారంభించడం జరిగిందని ఆర్థోస్కోపింగ్ స్పైన్ సర్జరీ ద్వారా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బుట్టా రేణుక, ఆదోని కౌన్సిలర్లు హాజరయ్యారు.



**ఆర్థో క్లినిక్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్**

## శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులను దళారుల మోసం

**– శీఘ్ర దర్శనం పేరుతో వసూళ్లు – నకిలీ పరిమళ ప్రసాదం దుకాణంలో అమ్మకాలు – స్పందించిన శ్రీ మఠం అధికారులు**



**మాట్లాడుతున్న శ్రీ మఠం మేనేజర్**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులను కొంతమంది దళారులు మోసం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. గురు, శని, ఆదివారాల్లో రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు మంత్రాలయంకు వస్తారు. ఇదే అదునుగా మధ్యవర్తులు భావించి శీఘ్ర దర్శనం చేయిస్తామని భక్తులకు చెప్పి వేల రూపాయల్లో దండుకుంటున్నారు. అలాగే బయట దుకాణాల్లో కూడ నకిలీ పరిమళ ప్రసాదాలను అమ్ముతున్నట్లు తెలిసింది. ఈ ఆరోపణలపై స్పందించిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మేనేజర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ, శీఘ్ర దర్శనం ప్రత్యేక పూజలు వంటివి ఏర్పాటు చేస్తామంటూ భారీ మొత్తంలో వసూలు చేయడం భక్తులను ఆర్థికంగా నష్టం కలిగించడమేనన్నారు. ఇలాంటివే మంత్రాలయం క్షేత్రంలో చోటు చేసుకోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ మఠం నియమ నిబంధన ప్రకారం శీఘ్ర దర్శనం ప్రత్యేక సేవలు కోసం నిర్ణీత రుసుం చెల్లించి కౌంటర్ల ద్వారా టికెట్లు పొంది సేవలు వినియోగించుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు. మధ్యవర్తుల మాటలు నమ్మి భక్తులు మోసపోవద్దన్నారు. దుకాణాల్లో అమ్మే నకిలీ పరిమళ ప్రసాదం కొనుగోలు చేయవద్దమన్నారు. ఇలాంటి వాటిపై శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందన్నారు.

## జిల్లాకు చేరుకున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో ప్రోత్సహిస్తుందని కర్నూలు జిల్లా క్రీడా అధికారి భూపతిరావు తెలిపారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర రథం కర్నూలుకు వచ్చింది. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో పతకాలు సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలను ఈయాత్రలో వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు క్రీడల్లో పాల్గొనాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ పెంచినందుకు వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీ ఔట్‌డోర్ స్టేడియం నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో భూపతిరావు, ఎల్లప్ప, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న జిల్లా క్రీడా అధికారి భూపతిరావు**

# నంద్యాల – తిరుపతికి వారంతపు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు

### – ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతికి వారాంతపు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు నడుపనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణీకుల రద్దీ కారణంగా వారంతపు ఎక్స్‌ప్రెస్ రైలు నాందేడ్ నుంచి తిరుపతికి, తిరుపతి నుంచి నాందేడ్‌కు జులై నెలలో రైలు నంబరు 07189 ప్రతి శుక్రవారం నాందేడ్‌లో సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి నిజామాబాద్ మీదుగా చర్లపల్లికి రాత్రి 9.30 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ళ, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు శనివారం ఉదయం 5.30 గంటలకు వచ్చి, మళ్లీ 5.35 గంటలకు తిరుపతికి వెళ్తుందని తెలిపారు. అలాగే రైలు నంబరు 07190 తిరుపతి – నాందేడ్‌కు తిరుపతిలో ప్రతి శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 7.45 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలుదేరి ఆదివారం ఉదయం 1.40 గంటలకు నాందేడ్‌కు ఉదయం 9.30 గంటలకు చేరుతుందని తెలిపారు. జులై నెలలో మొత్తం 8 సార్లు వారాంతపు ప్రత్యేక రైళ్లు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. తన అభ్యర్థన మేరకు ప్రత్యేక స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అనుమతి ఇచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బెండకాయల ఇస్మాయిల్




**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** హజ్‌యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ హాజీ బెండకాయల ఇస్మాయిల్ శనివారం కలిసి హజ్ నుంచి తెచ్చిన కండువాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన నంద్యాలకు వచ్చిన తెలుగుదేశంపార్టీ నాయకుడు కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ హాజీ బెండకాయల ఇస్మాయిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రితో హజ్‌యాత్రకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు.

# గొర్లగుట్ట పాఠశాలకు కుర్చీలు విరాళం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని గొర్లగుట్ట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కర్నూలు పట్టణానికి చెందిన కారపాకుల సురేష్ గుప్తా కుమారుడు ఘన శ్యామ్ గుప్తా తరగతులు బోధించే ఉపాధ్యాయులకు 5 కుర్చీలు విరాళంగా అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి రెడ్డి , శివకుమార్ స్వామిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంపాదనలో సమాజ సేవకు ఉపయోగపడాలని అన్నారు.అనంతరం దాత సురేష్ గుప్తాను పి ఎస్ హెచ్ ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# కాంట్రాక్టర్లు పనులు చేయకపోవడానికి కారణమేమిటి ?

- కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీత...
- చర్చకు రాకుండానే అజెండాలు పాస్...
- అక్రమ తొలగింపు పై నిర్లక్ష్యం తగదన్న కౌన్సిలర్ లలితమ్మ...



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ లలితమ్మ



అధికారులను నిలదీస్తున్న వైస్ ఛైర్మన్ నరసింహులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** పురపాలక పరిధిలోని అభివృద్ధి పనులు చేయకుండా వెనుతిరుగుతున్న కాంట్రాక్టర్ల సమస్య ఏమిటని కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అధికారులను ప్రశ్నించారు. శనివారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన కమీషనర్ నేతృత్వంలో నిర్వహించారు. సమావేశంలో 12అంశాల అజెండాను ప్రవేశ పెట్టారు. అయితే కౌన్సిల్‌లో వైకాపా కౌన్సిలర్ల బలం అధికంగా ఉండడంతో అజెండా అంశాలను చదవకుండా చర్చకు రాకుండనే అంశాలపై ఆమోద ముద్ర వేశారు. అయితే వార్డులలో జరగాల్సిన అభివృద్ధి పనులు కౌన్సిల్‌లో ఆమోదం జరిగిన పనులు చేయకుండా కాంట్రాక్టర్లు నిలిపేయడానికి కారణాలు ఏమిటని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అధికారులు తెలిపాలని నిలదీశారు. దీనికి స్పందించిన కౌన్సిలర్ కృష్ణ సమాధానం చెప్పుకొచ్చారు. కరుణిడికి చావుకు వంద కారణాలు అన్నట్లు కాంట్రాక్టర్ల పనులు చేయకపోవడానికి వారి సమస్యలు ఉన్నాయన్నారు. ప్రధానంగా చేసిన పనులకు బిల్లు చెల్లించడంలో ప్రభుత్వం నుండి సాంకేతిక సమస్యల వలన బిల్లు పడకపోవడం కారణమన్నారు. అలాగే సిఎఫ్ఎంఎస్ ఐడి ద్వారా డబ్బులు చెల్లించాల్సి ఉన్నందున కొందరు కాంట్రాక్టర్లు రాకుండా ఉన్నారు. దీనికి సంబంధించి కాంట్రాక్టర్లకు నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఓ వైపు పేర్కొన్నారు. శాసనసభ్యులు పార్థసారధి చేస్తున్న అభియోగాలు కేవలం వట్టి మాటలని అధికారుల సమాధానాలతో సందీప్‌రెడ్డి కొట్టివేశారు. సభల్లోను, సమావేశాల్లోను ఎమ్మెల్యే పట్టణాభివృద్ధికి వైకాపా కౌన్సిల్ అడ్డు పడుతుందని ప్రజలకు మాయ మాటలు చెబుతున్నందున విషయం ప్రజలకు అర్థం కావాలని, కాంట్రాక్టర్ల సమస్యను అధికారులముందు పెట్టి ప్రజలకు అర్థమయ్యేవిధంగా చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగతా కౌన్సిలర్ల సభ్యులు వారి వారి వార్డు సమస్యలపై గళమెత్తారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ వార్డులోని కరెంట్ వైర్లు, విద్యుత్‌పోళ్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ పద్మ వార్డులోని కాల్వలను, పైపులను వేగవంతం చేయాలన్నారు. అపరిశుభ్రతపై శ్రద్ధ వహించి ప్రజారోగ్య పరీరక్షణకు కృషి చేయాలని అధికారులకు విజ్ఞాప్తి చేశారు. మెజార్టీ కౌన్సిల్ సభ్యులు వచ్చే నెల సమావేశానికి ఐసిడిఎస్, విద్యుత్ శాఖ, విద్యశాఖ, మెప్మా, హౌసింగ్, తదితర సంబంధిత అధికారులను సమావేశంలో హాజరయ్యేవిధంగా చూడాలని కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి డాక్టర్ సందీప్, ఇంచార్జ్ ఎం.ఈ రామ్మూర్తి, డిఈ గోపినాథ్, ఏఈ, మెప్మా అధికారి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అక్రమణల తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం తగదు...**

సుమారు 6నెలలుగా నెత్తి, నోరు బాదుకొని అమరావతి నగర్‌లో అక్రమంగా రోడ్డుకిరువైపుల వేసుకొన్న దుకాణాలను తొలగించాలని అధికారులకు, సబ్ కలెక్టర్‌కు విన్నవించినా అధికారులు సమస్యను పెడచెవిన పెట్టడం ఎందుకని విమర్శించారు. దీనికి స్పందించిన పట్టణ ప్రణాళిక అధికారి బాల మద్దయ్య సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు అమరావతి రోడ్డు ఇరువైపులా ఉన్న అక్రమ దుకాణాలపై చర్యలకు ఇప్పటికే పూనుకున్నామన్నారు. వారికి నోటీసులు జారీ చేశామన్నారు. అంతటితో ఆగకుండా వారికి రూ.5వేలు అపరాధ రుసుం వేశామన్నారు. కౌన్సిల్ తీర్మానిస్తే అక్రమంగా వేసుకున్న బంకులను యుద్ధప్రాతిపదికంగా తొలగించేందుకు తమకు ఏటువంటి అభ్యంతరం లేదని ప్రత్యుత్తరం ఇచ్చారు. కౌన్సిలర్ లలితమ్మ అక్రమంగా వేసుకున్న దుకాణాలను ఇప్పుడే తొలగించేందుకు అధికారులు ముందడుగు వేయాలని పట్టుపట్టారు. మరో రెండు రోజుల్లో వాటిని తొలగించాల్సిందిగా ఛైర్మన్‌కు ప్రతిపాదించారు. అనంతరం అజెండా అంశాల ఆమోద ముద్రతో సమావేశాన్ని ముగింపు చేశారు.

**అధికారుల సొంత నిర్ణయాలు తగవు..**

**– వైస్ ఛైర్మన్ నరసింహులు**

ఇంజనీరింగ్ విభాగంలోని అధికారులు కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా సొంత నిర్ణయాలు తీసుకొని పనులు చేయడానికి ప్రతిపాదించడం ఏమిటని ప్రశ్నించారు. పురపాలక సంఘానికి కౌన్సిల్ ప్రధానమని సంగతి అధికారులకు తెలియదా అని అన్నారు. అలాంటప్పుడు 15వ ఆర్థిక నిధులపై వచ్చిన దాదాపు రూ. 15కోట్ల పనులు వార్డుల్లో పనులను వారికే కేటాయించడం ఏమిటన్నారు. ఇది కౌన్సిలర్లను, చైర్మన్లను అవమానించడమేనని పేర్కొన్నారు. ఏదైనా చేసేటప్పుడు కౌన్సిలర్లకు, చైర్మన్ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అధికారులను చూస్తూ, ఊరుకోమని ప్రతిఘటించారు. తీరుమార్చుకోవాలని హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

### – వేళాంగిణి మాత దర్శనయాత్రకు ప్రత్యేక బస్సులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం 20 కొత్త త్రిబుల్ సీటర్ కుర్చీలు, 20 కొత్త ఫ్యాన్లతో ఏర్పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధంరావు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రయాణీకుల సౌకర్యార్థం 20 కొత్త ఫ్యాన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రైనేజీ పనులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.

**వేళాంగిణి మాత దర్శన యాత్రకు ప్రత్యేక బస్సులు :** నాగపట్నంలో ప్రసిద్ధి చెందిన వేళాంగిని మాత దేవాలయంకు వెళ్లడానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు. జూలై 11వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు నంద్యాల బస్ స్టేషన్ నుంచి బయలుదేరి శనివారం 12వ తేదీ 12గంటలకు వేళాంగినికి చేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఆదివారం 13వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు బయలుదేరి సోమవారం 14వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు నంద్యాలకు చేరుతుందన్నారు. ఈయాత్రలో శ్రీపురం గోల్డెన్ టెంపుల్, నాగూరులో దర్గా, నాగపట్నంలో ప్రసిద్ధి చెందిన చర్చి మరియు వే ళాంగిణి మాత దేవాలయంకు వెళ్లడం జరుగుతుందన్నారు. సూపర్‌లగ్జరీ స్పెషల్ బస్సుడకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడిందని రానుపోను రిజర్వేషన్‌తో కలిపి రూ.2,800లుగా చార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆవరణంలో అభివృద్ధి పనులను చేస్తున్న దృశ్యం



నూతన ఫ్యాన్లను ఏర్పాటు చేస్తున్న దృశ్యం



ఆర్టీసీ డిఎం గంగాధర్‌రావు

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు మందులు



మందులు వేస్తున్న పశువద్యాధికారిని డాక్టర్ అనుష

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** నక్కల నివారణ మందుల ద్వారా గొర్రెలు మేకలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పశు వైద్యాధికారులు డాక్టర్ అనుష తెలిపారు. నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలో సంతజూటూరు గ్రామంలో జీవాలకు ఉచితంగా వైద్య చికిత్సలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ అనూష మాట్లాడుతూ వర్షాలు, చలి ప్రభావం ఉండే ఈ కాలంలో నులిపురుగులు, పొట్ట జలగలు, బద్దె పురుగులు జీవాల జీర్ణవ్యవస్థను దెబ్బ తీస్తాయి. కావున జీవాల పెంపకదారులు తమ గొర్రెలు మేకలకు తప్పనిసరిగా మందులు వేయించుకోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంబదహాల్ పారిశుధ్య పనులను పరిశీలించిన అధికారులు.!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో శనివారం మండల డిప్యూటీ ఎంపీడీఓ షేక్ సైఫుల్లబేగ్ గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రెటరీ అభిషేక్ తో కలసి పారిశుధ్య పనులను పరిశీలించారు.పారిశుధ్యం లేని గ్రామాలు అభివృద్ధి, ఆరోగ్యంవంతమైన గ్రామం గా నిలుస్తాయని వరన్నారు. అందులో భాగంగా గ్రామంలో పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటినుండి చెత్త సేకరించాలని సూచించారు. గ్రామస్థులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా మున్సిపాలిటీ చెత్త బండి మీ ఇంటి పరిసరాలలో ఉన్నపుడు అందులో చెత్త వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ సందర్బంలో చెత్త నుండి సంపద కేంద్రాని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ సైఫుల్ల బేగ్, పంచాయతీ సెక్రటరీ అభిషేక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాలు లేక విద్యార్థులు నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో విద్యా వ్యవస్థతో పోటీ పడటానికి విద్యార్థులకు సరైన బాల, బాలుర వసతిగృహాలు లేకపోవడంతో విద్యార్థినీ, విద్యార్థులు చదువుకు దూరమై నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారని జైభీమ్ ఆర్గనైజేషన్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపి బైరెడ్డి శబరికి శనివారం జైభీమ్ ఆర్గనైజేషన్ తరపున వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యకు దూరం కావడం వల్ల విద్యార్థులు వివిధ కూలి పనులకు వెళ్ళడమే కాక చదువురాని వారిగా, నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని హుస్సేనాపురం గ్రామం చుట్టు ఉన్న దాదాపు 25 గ్రామాల విద్యార్థులకు వసతిగృహాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అదేవిధంగా హుస్సేనాపురం గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్, ప్రైవేట్ స్కూలు, వెటర్నరీ కళాశాలలు ఉండటం చేత హుస్సేనాపురం గ్రామం కేంద్ర బింధువుగా మారింది. ఇందుకుగాను హుస్సేనాపురం గ్రామంలో ఎస్సి, ఎస్సి, బీసి బాలుర వసతిగృహాలను నిర్మించాలని వారు కోరారు.


ఎంపి బైరెడ్డి శబరికి వినతిపత్రం ఇస్తున్న జైభీమ్ ఆర్గనైజేషన్ నాయకులు

# మనిషాకు ఆర్థిక సహాయం


మనిషాకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** 2024 - 2025 పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన కొలిమిగుండ్ల మండల విద్యార్థికి మనిషాకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి రూ.20వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మనిషాకు పదవ తరగతి ఫలితాలలో 575 మార్కులు రాగా మండల టాపర్‌గా భావించారు. కానీ కొలిమిగుండ్ల ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన మరో విద్యార్థి కళ్యాన్‌బాబుకు మొదట 562 మార్కులు రాగా రీ వాల్యుయేషన్‌లో మార్కులు పెరిగి 581 రావడంతో మండల టాపర్‌గా నిలిచారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా సమాచారం అందలేదు. దీంతో ప్రతిభా పురస్కారాల నగదు పంపిణీ కార్యక్రమానికి ఇద్దరూ హాజరయ్యారు. అక్కడ విషయం తెలిసిన మణిషా కన్నీంటి పర్యవంతం కావడంతో బి.సి రాజారెడ్డి స్పందించి సదరు విద్యార్థికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ మాట మేరకు రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. మనిషా ట్రిపుల్ ఐటిలో సీటు రావడంతో శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల నాణ్యమైన బోధన కై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**శిరివెళ్ళ మేజర్‌న్యూస్:**మండల పరిధిలోని. యర్రగుంట్ల గ్రామంలో గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి మంచి విద్యావంతులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అన్నారు. మండల పరిధిలోని ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ కళాశాల లో అన్ని నూతన వసతులు కల్పించడం జరిగింది అని, కళాశాలలో ఐదు రకాల కోర్సులు ఉన్నాయని తెలియజేశారు విద్యార్థుల నాణ్యమైన బోధనకై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అందించే లెక్చరర్ లు ఉన్నార అన్నారు. 1 బీఎస్సీ హానర్సలో కంప్యూట ర్ సైన్స్ మ్యాథమెటిక్స్ 2. బీకాం హనర్స్ లో కంప్యూటర్ అప్లికేషన్స్, కామర్స్, 3 బిఎస్సి హానర్స్ లో కెమిస్ట్రీ బాటని 4. బీఎస్సీ హనర్స్ లో జువాలజీ బాటని, 5 బి ఏ హానర్స్ లో హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులు ఉన్నాయన్నా రు.ఈ సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్లో చేయబడునని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు త్వరగా చేరాలన్నారు. క్రమ శిక్షణకు నాణ్యమైన విద్యకు సత్ ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వబడును. మంచి వాతా వరణంలో కళాశాలలో తరగతుల నిర్వహణ లో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. పీహెచ్డీ, నెట్ మరియు సెలెట్ వంటి విద్యార్హత లు గల అను భ వజ్ఞులైన



అధ్యాపకులచే విద్య బోధన నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రయోగ శాలల అన్ని సౌక ర్యాలు ఉన్నా యన్నారు. రకరకాలైన పుస్త కాలతో కూడిన గ్రంధాలయం ఉంద న్నారు. వివిధ రకాలైన క్రీడల లో మంచి శిక్షణ ఇస్తున్నా మన్నారు. విద్యార్థినీ విద్యార్థు లకు ప్రత్యేక టాయిలెట్ సౌక ర్యం ఉందన్నారు. కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉంద న్నారు. స్కిల్ హబ్ ఎంటర్ ప్రిపరేషన్ షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా నైపుణ్యం పెంపొందించి సర్టిఫికెట్ కోర్సు ల నిర్వహణ ద్వారా విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు. పీజీ ఎంట్రన్స్ ఎక్జామినేషన్స్ కొరకు ఉచిత శిక్షణ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ అడ్మి షన్ల కొరకు సీనియర్ అసి స్టెంట్ సిహెచ్ శివప్రసాద్ 9885140595 కు, సీనియర్ అసిస్టెంట్లై గురు రమేష్ 8187879784 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఇంద్రావతి తెలిపారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో శనివారం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో ఇంట్లో ఒక్కరికే పదమూడువేలు తల్లుల అకౌంట్లో జమ చేసేవారని,ఇప్పుడు సీఎం. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా స్కూల్కు వెళ్లే ప్రతి విద్యార్థికి పదమూడు వేలు తల్లుల అకౌంట్ లో జమ చేశారు. సీఎం చంద్ర బాబు ఇచ్చిన మాటను తుచ్చా తప్పకుండ పాటించాడని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా కంబదహాల్ గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రా గాణంలో శనివారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకొన్నారు.



# కారు బోల్తా పడి వ్యక్తికి గాయాలు



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని కైప గ్రామంలోని గులాంనభీ పేటకు వెల్లు రోడ్డు మార్గంలో బోల్తాపడి డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ డ్రైవర్ నంద్యాల ఎన్.జి.ఒ కాలనీకి చెందిన వెంకటేష్‌ను బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మెప్మా ఆధ్వర్యంలో సిఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం సిఆర్పీలకు మంత్రి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ట్యాబ్‌లు అందజేస్తున్న మంత్రి

# ఉమ్రా యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల టీడీపీ 11వ వార్డు ఇన్‌చార్జ్ కట్టెల అష్ఫల్ బాషా తల్లి, సోదరుడు అన్సర్ బాషాలు ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ షాధీఖానాలో అష్ఫల్ బాషా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ శాంతి, సర్వ మానవాళి కోసం మక్కా మదీనాలో ప్రార్ధనలు చేయాలని కోరారు.

# సూర్య ఘర్ గురించి ప్రజలకు అవగాహన పెంచాలి

### విద్యుత్ ఈఈ కమలాకర్‌రావు

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగం, సూర్య ఘర్ గురించి ప్రజలకు అవగాహన పెంచి సూర్యఘర్ పథకం కింద సోలార్‌ను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు మెరుగైన అవగాహన పెంచాలని విద్యుత్ ఈఈ కమలాకంరావు సూచించారు. శనివారం పట్టణంలోని స్థానిక విద్యుత్ కార్యాలయం నందు సూర్యఘర్ గురించి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఈఈ కమలాకర్‌రావు మాట్లాడుతూ సూర్యఘర్ వల్ల కలిగే ఉపయోగాలు, సూర్యఘర్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్‌తో విద్యుత్‌వినియోగం, దీంతోపాటు మిగులు విద్యుత్‌తో ఎలాంటి లాభాలు ఉన్నాయి వంటి అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. అదేవిధంగా సూర్యఘర్ పథకం కింద సోలార్‌ను ఏర్పాటు చేసుకునే ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి గురించి ప్రజలకు క్లుప్తంగా వారికి అవగాహన కల్పించి, సోలార్‌ను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఈఈ నాగేంద్రప్రసాద్, ఏఏఓ శేఖర్, రూరల్ ఏఈ నాగేశ్వర్‌రెడ్డి, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.


విద్యుత్ అధికారులకు సూచనలిస్తున్న ఈఈ

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44 సంతోష్ నగర్ లోకాయుక్త కార్యాలయం ఎదురుగా ఉన్న హైవే రోడ్డును దాటుతున్న సయ్యద్ ఇస్మాయిల్(38)అనే వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందాడు. తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ గత కొంతకాలంగా కర్నూలు టౌన్‌లోని గీతా ముఖర్జీ నగరంలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. శుక్రవారం రాత్రి హైవే రోడ్డుపై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి బెంగళూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని ఒక కారు డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి ఇస్మాయిల్‌ను ఢీకొనడంతో అతని తల, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో రోడ్డుపై పడిఉండగా అక్కడే రోడ్డు పక్కనున్న షాహిద్‌అనే వ్యక్తి మరికొంత మంది కలిసి ఇస్మాయిల్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇస్మాయిల్‌ను పరిశీలించిన క్యాజువాలిటీ డాక్టర్లు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించి మార్చురీకి తరలించారు. ఇస్మాయిల్ మృతిపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతిచెందిన ఇస్మాయిల్(ఫైల్ ఫోట)

# సింగిల్‌విండో ఛైర్మెన్‌గా ఎన్నికైన ఈవి రమణ

**కల్లూరు, మేజర్ న్యూస్ :** ఉలిందకొండ గ్రామ సింగిల విండో చైర్మన్‌గా ఈవి రమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైన ఈవి రమణ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, గౌరు జనార్థన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఉలిందకొండ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు.


ఎమ్మెల్యే గౌరు చరితను సన్మానిస్తున్న దృశ్యం

# శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు సి.ఐ ప్రవీన్ కుమార్ మరియు నంద్యాల మహిళా పోలీసు స్టేషన్ సి.ఐ గౌతమి , ఎస్.ఒ.ఎస్ శక్తి యాప్, యూ టీజింగ్ , ఆడ పిల్లలకు సంబంధించిన భద్రత తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత నాగరిక సమాజంలో ఆడపిల్లలు ఎలా ఉండాలి ఎలా మెలగాలి వాటితోపాటు శక్తి యాప్‌ను ఉపయోగించుకొని ఎలా రక్షణ పొందాలని అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.


శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సి.ఐ గౌతమి

సూర్య
www.suryaa.com



# సోలార్ ప్రాజెక్టును సందర్శించిన : ఎంపీ బైరెడ్డి శబరి

◆ రైతులకు అన్యాయం చేస్తే సోలార్ వద్దే ధర్నా చేస్తా. ఎంపీ



రైతులు సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని పైపాలెం గ్రామంలో గ్రీన్కో సోలార్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది అయితే అక్కడ రైతులు విభేదిస్తున్నారు రైతులు యొక్క పొలాలను వెళ్లకుండా రహదారుల్లో కూడా సోలార్ పేన్సింగ్ వేశారని రైతుల ఆరోపించారు దీనిపై స్పందించిన నంద్యాల పార్లమెంటు ఎంపీ బైరెడ్డి శబరి శనివారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న గ్రీన్ కో సోలార్ పనులను ఆమె పరిశీలించారు.గ్రామంలో సోలార్ కంపెనీ వాళ్ళు చేపడుతున్న పనుల గురించి గ్రామస్తులు ఎంపీకి వివరించారు.గ్రామంలో కంపెనీ వాళ్ళు అడ్డదిడ్డంగా పనులు చేస్తున్నారు పొలాలకు ఉన్న పాతరస్తాలను కూడా తొలగిస్తున్నారు మేము అనుభవిస్తున్న పొలాల్లోకి సోలార్ పనులు చేస్తున్నారని గ్రామస్తులు ఎంపీకి వివరించారు.ఈ సందర్భంగా రైతుల పొలాలకు పది అడుగుల దూరంలో మీ సోలార్ కంచె వేయాలని సోలార్ ప్రతినిధులకు ఎంపీ తెలియజేశారు.ఇక్కడప్రజలకు ఇబ్బంది కలిగిస్తే నేను ఇక్కడే వచ్చి కూర్చుంటా..గ్రీన్ కో కంపెనీ వల్ల నేను గెలవలేదు ప్రజల వల్లే నేను విజయం సాధించానని ప్రజలకు అండగా ఉంటానని ఎంపీ ప్రజలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగజ్యోతి, ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో దశరథ రామయ్య,టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కాకరవాడ వెంకటస్వామి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి సర్పంచ్ రామచంద్రుడు గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు

---

– సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించకూడదంటూ పెన్‌డౌన్ డాక్యుమెంట్ రైటర్లు

# రాజకీయ నాయకుల స్వార్థం కోసమే సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపు తగదు..



వామపక్షాలతో కలిసి ధర్నా, రాస్తారోకో చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

**డోన్, మేజర్‌న్యూస్ :** డోన్ పట్టణంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రక్షణ లేని ప్రాంతానికి తరలించకూడదంటూ డాక్యుమెంట్ రైటర్లు వామపక్షాలతో కలిసి శనివారం పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై ధర్నా చేసి, రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా, రాస్తారోకోకు వామపక్ష పార్టీలు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా తరలించడం దారుణమనీ, ప్రజలకు, రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురౌతాయని వారు ఆరోపించారు. కేవలం కొందరి రాజకీయ నాయకుల స్వార్థం కోసం ప్రజలందరికీ అందుబాటులో ఉండే సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా తరలించాలని చూడటం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా తరలిస్తే సబ్ రిజిస్ట్రేషన్‌ను నమ్ముకొని ఎందరో డాక్యుమెంట్ రైటర్లు, అనేకమంది జిరాక్స్ సెంటర్ల నిర్వహకులు వీధినపడే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించకుండా ప్రజలు అందుబాటులో ఉండే విధంగా, పాత కార్యాలయంలో కొనసాగే విధంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి మద్దులేటిస్వామి, ఉన్నిగొర్ల జనార్ధన్, సిపిఐ నాయకులు పి.సుంకయ్య, నారాయణ, సిపిఎం నాయకులు చిన్నరహిమాన్, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు షమీంబేగం, విద్యార్థి సంఘం నాయకులు శివన్న, పఠాన్‌హుస్సేన్‌సాహెబ్, సిపిఐ నాయకులు ఎన్‌కె.రామ్మోహన్, హుస్సేన్‌పీరా, అమూర్తరెడ్డి, మాధవయ్య, సిపిఎం నాయకులు భాస్కర్‌రెడ్డి, శివరాం, సీనియర్ న్యాయవాది డాక్యుమెంట్ రైటర్ కడిమెట్ల నారాయణ, పోలు లక్ష్మిరెడ్డి, కాల్వ ఆదినారాయణ, గుండాల శ్యాంసుందర్, ఆర్.సుదర్శనరావు, ఏ.వెంకటస్వామి, లక్ష్మినారాయణ, గుర్రం మనోహర్, శ్రీనివాసులుగౌడ్, ఆర్.గోపినాథరావు, వెంకటరమణ, రంగయ్య, శ్రీరామచంద్రుడు, ఏ.నాగరాజు, ఏ.వెంకటేష్, గొల్ల మల్లికార్జున, మోహన్, చందు, భారతి, రమేష్, బాలరాజు, అబ్దుల్, ఇస్మాయిల్, రియాజ్‌భాష, జాకీర్‌భాష, వెంకటేష్, నరసింహుడు, చిరంజీవి, నాగరాజు, శ్రీధర్, కేఈ.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

---

– 18 తులాల బంగారం, రూ.6 లక్షల నగదు అపహరణ

# తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ



బీరువా తాళం పగలగొట్టిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సంతోష్ నగర్ దగ్గరలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో తాళం వేసిన ఇంటిని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి ఇంట్లో ఉన్న దాదాపు 18తులాల బంగారు, రూ.6 లక్షల నగదును అపహరించుకు వెళ్లిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే షేక్ అబ్జన్ పర్వేష్ అనే వ్యక్తి వెల్దుర్తి ఎంపిడిఓ ఆఫీసులో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను గత కొంతకాలంగా కర్నూలు నగరంలోని సంతోష్ నగర్‌లోని కొత్త ఈద్గ వెనుక వైపునున్న అసియాన్ అపార్ట్‌మెంట్ లోని ఓ ఇంట్లో నివాసముంటున్నాడు. అయితే మంగళవారం రోజు కుటుంబ సమేతంగా హైదరా బాద్‌లో ఉన్న తమ బంధువుల పెళ్లికి వెళ్లాడు. శనివారం కుటుంబ సమేతంగా తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి ఉండడంతో దొంగ తనం జరిగిందని గుర్తించి ఇంట్లోకి వెళ్లి చూ డగా బీరువా, బెడ్‌రూం తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న దాదాపు 18తులాల బంగారు, రూ.6 లక్షల నగదును దోచుకెళ్లారని తెలిసి స్థానిక ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి చుట్టుపక్కల వారిని విచారించి దొం గతనం జరిగిన తీరును పరిశీలించారు. అయితే మంగళవారం ఉదయం నుండి అపార్ట్‌మెంట్‌లో ఉన్న సిసి ఫుటేజ్ నేటివరకు పనిచేయడం లేదని అపార్ట్‌మెంట్ యజమాని తెలపడంతో పోలీసులు కూడా తలపట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి యజమాని పర్వేజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపారు.



---

# నంద్యాలలో గ్రీవెన్స్ కార్యక్రమం

– ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి – మంత్రి ఎన్ఎండీ ఫరూక్



అధికారులతో సమస్యపై ఫోన్‌లో చర్చిస్తున్న మంత్రి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించారు. జిల్లాలోని నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యపై మంత్రి ప్రత్యక్షంగా అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కారం అందించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

---

# మున్సిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో చర్చ



మున్సిపాలిటీలో మంత్రికి స్వాగతం పలుకుతున్న కమిషనర్ శేషన్న



అధికారులతో చర్చిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటీని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్‌కు కమిషనర్ శేషన్న పూలబొకె అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కమిషనర్ శేషన్న, మున్సిపల్ ఎంఈ గుర్రప్పతో కలిసి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా కమిషనర్‌గా వచ్చిన శేషన్నతో సిబ్బంది ఏవిధంగా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి నంద్యాల మున్సిపల్ అభివృద్ధికి తగిన సూచనలు చేయడం జరిగింది.

---

# ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సచివాలయ కార్యదర్శుల బదిలీలు

– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు



హాజరైన సచివాలయ ఉద్యోగులు



మాట్లాడుతున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ జీఓ నెంబర్ 5 మార్గదర్శకాల మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అర్బన్ సచివాలయాల కార్యదర్శుల బదిలీల ప్రక్రియను చేపట్టినట్లు నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు తెలిపారు. శనివారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్‌లో బదిలీల ప్రక్రియను నిర్వహించారు. బదిలీల ప్రక్రియను ఉదయం 8గంటల నుండి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి సచివాలయ ఉద్యోగుల బదిలీలను ఆన్‌లైన్ ద్వారా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 308సచివాలయాలు ఉండగా 173అడ్మినిస్ట్రేటివ్, 235ఎడ్యుకేషన్, 248వెల్ఫేర్, 208శానిటేషన్ కార్యదర్శులు ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. దీంతో వీరికి ప్రస్తుతం పనిచేస్తున్న వార్డు, వారి సొంత వార్డు మినహా ఇతర వార్డులకు బదిలీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శుల బదిలీలపై కౌన్సిలింగ్ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. బదిలీల కౌన్సిలింగ్ ప్రారంభమైన వెంటనే సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు అలీ, జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లాల నాయకులు శివప్రసాద్‌లు మున్సిపల్ ఉద్యోగులు, కమీషనర్‌కు అడ్డుతగిలి తమను ఎక్కడికి బదిలీ చేస్తున్నారో చెప్పకుండ అధికారులు బదిలీలు చేయడం సరైంది కాదని కొంతసేపు వాగ్వివాదానికి దిగారు. అయితే మెరిట్ ప్రకారమే చేస్తున్నామని సచివాలయ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్‌ఓ జునైద్, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, ఆదోని కమీషనర్ ఎం కృష్ణ, నందికొట్కూరు కమీషనర్ బేబీ, డోన్ కమీషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మిగనూరు కమీషనర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.